నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల కారణంగా అల్లాపూర్ సెక్షన్‌లో నేడు పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ రాకేష్‌గౌడ్ తెలిపారు. పర్వత్‌నగర్ ఫీడర్ పరిధిలోని పర్వత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ పాఠశాల, జేపీనగర్, పర్వత్‌నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని, 11 కేవీ అల్లాపూర్ ఫీడర్ పరిధిలోని గాయత్రీనగర్ ఇండోర్ స్టేడియం, ఇంద్రావిల్లాస్, హరిహర దేవస్థానం అపోజిట్ వీధులు, ఫ్రెండ్స్ కాలనీ, గాంధీ విగ్రహం ప్రాంతంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ రాకేశ్ తెలిపారు.

కాంగ్రెస్‌లోకి సాయిబాబుచౌదరి



సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సాయిబాబు చౌదరి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షుడు మందలపు సాయిబాబుచౌదరి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డివిజన్ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. బండి రమేశ్ సహకారంతో డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. హస్తం గూటికి చేరిన వారిలో అనిల్‌కుమార్, సుధీర్, రత్నాకర్, గోవిందరాజు, ప్రదీప్, సుబ్రమణ్యం, నవీన్ తదితరులు ఉన్నారు.

రెరా నిబంధనలు పాటించాలి: చైర్మన్



మాట్లాడుతున్న రెరా చైర్మన్ డా. సత్యనారాయణ

హైదర్‌నగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి నిర్మాణదారుడు రెరా నిబంధనలు పాటించాలని సంస్థ చైర్మన్ డా. సత్యనారాయణ సూచించారు. నరేడ్కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్‌లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడారు. ప్రతి నిర్మాణదారుడు రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. అందరూ నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో నరేడ్కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ ప్రసాద్‌రావు, కూకట్‌పల్లి బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి కార్పొరేటర్ అభినందనలు



మాజీ సైనికుడు సీతారామయ్యను అభినందిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

బాలానగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. ఈ నెల 25న ఏపీ మంగళగిరిలో సీనియర్ స్విమ్మింగ్ పోటీలలో ఫతేనగర్ గౌతమీ నగర్‌కు చెందిన మాజీ సైనికుడు సీతారామయ్య బంగారం పతకం సాధించాడు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సీతారమయ్యను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి అభినందించారు. 70ఏళ్ల పైబడిన సీతారామయ్య ఇప్పటికీ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కార్పొరేటర్ కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ సురేందర్‌నాయుడు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు నాగిరెడ్డి



మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డితో నాగిరెడ్డి

ఫతేనగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని భరత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగిరెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిని ఆయన పార్టీ కండువాతో సత్కరించారు. అనంతరం భరత్‌నగర్ సమస్యలను, కూకట్‌పల్లి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్న తీరును ఆయన వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, నాయకులు బీఎస్ రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



శేషేంద్రశర్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆచార్యులు

మహోన్నత వ్యక్తి గుంటూరు శేషేంద్రశర్మ

రాయదుర్గం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆధునిక కవులలో గుంటూరు శేషేంద్రశర్మకు విశిష్ట స్థానముందని సాహిత్య విమర్శకులు లక్ష్మీనరసయ్య అన్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన బుధవారం గుంటూరు శేషేంద్రశర్మ స్మారకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, తెలుగు కవిత్వంలో శేషేంద్రశర్మ అనేక ప్రక్రియల్లో రచనలు చేసినప్పటికి వచన కవిత్వమే ఆయనకు పేరు తెచ్చిందని అన్నారు. శేషేంద్ర అభివ్యక్తిలో వస్తుశిల్పాల్లో నవ్యతను తీసుకువచ్చారని కొనియాడారు. సంస్కృతం, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో విశేషమైన పాండిత్యం ఉన్న శేషేంద్రశర్మ తనదైన ముద్రవేశారన్నారు. కార్యక్రమంలో తెలుగుశాఖ ఆచార్య గోనానాయక్, షమ్మి పవన్‌కుమార్, ఆచార్యులు వారిజారాణి, త్రివేణి, తిరుపతి, భుజంగారెడ్డి, విజయ్‌కుమార్, లత, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో కురుస్తున్న జోరువాన



వర్షంలో గొడుగు వేసుకొని వెళ్తున్న ప్రయాణికులు



రోడ్డుపై చేరిన వరద నీరు

తడిసి ముద్దయిన కూకట్‌పల్లి

- తుపాన్ ప్రభావంతో ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షం
- వరదలా ప్రవహించిన నీరు
- రోడ్లపై గుంతల్లో నీరు చేరి జనం అవస్థలు

కూకట్‌పల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుపాన్ ప్రభావంతో ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షంతో కూకట్‌పల్లి తడిసి ముద్దయింది. బుధవారం ఉదయం నుంచీ వర్షం కురుస్తుండటంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్కడక్కడా డ్రైనేజీలు పొంగి పొర్లాయి. కూకట్‌పల్లి నియోజవర్గంలోని రహదారులన్నీ చెరువులను తలపించాయి. ప్రధాన రహదారులతో పాటు కాలనీలకు వెళ్లే రోడ్లపై వర్షం నీరు భారీగా చేరడంతో వాహనదారులు.. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆగకుండా కురుస్తున్న వర్షంతో ఏబీవీపురం, సాయిబాబానగర్, ఆస్‌బస్టాస్‌కాలనీ, పాపిరెడ్డినగర్, రామరావుకాలనీ, దయర్‌గూడ, సంగీత్‌నగర్, మైత్రినగర్, సాయినగర్, దీనబంధుకాలనీతో పాటు మూసాపేట పరిధిలోని పలు కాలనీల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాలనీల్లో పలుచోట్ల రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో దోమలు విజృంభించే అవకాశం ఉందని, నీరు నిల్వ ఉండకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలు కాలనీల ప్రజలు కోరుతున్నారు.



వర్షంలో పరుగు పరుగున వెళ్తున్న యువతి



తల తడవకుండా మూటను అడ్డుపెట్టుకొని వెళ్తున్న వృద్ధుడు

చిన్న పరిశ్రమలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చిన్న పరిశ్రమలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులకు హామీనిచ్చారు. నవజీవన్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యలయంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి రవి ఎమ్మెల్యేను కలిసి చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాజు, మున్నా, సత్యం, రఘు తదితరులు పాల్గొన్నారు.



మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

వృత్తిపరమైన జీవితంలో పారదర్శకత అవసరం

'టెలీకమ్యూనికేషన్' ప్రిన్సిపల్ కంట్రోలర్ అశోక్ కుమార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వృత్తిపరమైన జీవితంలో పారదర్శకత ఎంతో అవసరమని టెలీకమ్యూనికేషన్స్ విభాగం ప్రిన్సిపల్ కంట్రోలర్ అశోక్‌కుమార్ అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో బుధవారం "మన భాగస్వామ్య బాధ్యత" అనే థీమ్‌తో పౌర-కేంద్రీకృత సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ, సామర్థ్యం,పారదర్శకత, సేవా బట్వాడాను మెరుగుపరచడం లక్ష్యంగా టెలీకమ్యూనికేషన్స్ విభాగం సంచార్ సాథి ప్లాట్‌ఫామ్ ద్వారా సేవలను అందిస్తోందన్నారు. సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నందున, సైబర్ భద్రత, సైబర్ అవగాహన గురించి తెలుసుకోవడం. వాటిని పరిష్కరించే చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, కమ్యూనికేషన్ విభాగం అకౌంట్స్ కంట్రోలర్ అనిత, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతిమ, హైదరాబాద్ టెలికాం స్పెషల్ డైరెక్టర్ జనరల్ నాగేష్ రావు, ఇండియన్ రేడియో రెగ్యులేటరీ సర్వీస్ డైరెక్టర్ కొండారెడ్డి పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టెలీకమ్యూనికేషన్స్ విభాగం, జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

విద్యుత్ స్తంభాల సమీపానికి వెళ్లొద్దు

- వర్షాల నేపథ్యంలో ఏఈ చైతన్యభార్గవ్ సూచన



గాజులరామారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాజులరామారం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ చైతన్య భార్గవ్ ఓ ప్రకటనలో కోరారు. వరద నీరు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు చేరుతుందని, ఎట్టి పరిస్థితిలో ఎవ్వరూ, ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు స్తంభాల సమీపానికి వెళ్లొద్దని, వాటిని పట్టుకోవదని, షాక్‌కు గురయ్యే అవకాశముందన్నారు. అదే విధంగా గాలులు వీస్తున్న సమయంలో ఎక్కడైనా తీగలు వేలాడినా, స్తంభాలు ఒరిగిపోయినా 8712472564 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, తక్షణమే వచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని ఏఈ చైతన్య భార్గవ్ సూచించారు. సూచించారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు

రాయదుర్గం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ ఆధ్వర్యంలో సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం రోడ్డు ప్రమాదాలపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడుతూ, మానవ తప్పిదాలతో పాటు వాహనాల కండిషన్ సరిగ్గా లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పర్యావరణ ప్రతికూల పరిస్థితుల్లో కూడా డ్రైవ్ చేయడం, డ్రైవర్లకు రెస్ట్ లేకపోవడం తదితర కారణాలతో రోజుకు 1,317 రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా.. 470 మంది చనిపోతున్నారని తెలిపారు. కాళ్లు, చేతులు విరగడం, అంగ వైకల్యంతో సుమారు 1,242మంది బాధపడుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు రహదారుల నిర్మాణాల్లో లోపాలు కూడా కారణమని తెలిపారు. అనంతరం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండీల్య మాట్లాడుతూ, 2023లో 4,43,000 రోడ్డు ప్రమాదాల్లో 4,61,000 మంది అంగవైకల్యం పొందడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తమిళనాడు రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను అధికారులు పూడ్చకపోవడం కూడా ప్రమాదాలకు కారణమన్నారు. కార్యక్రమంలో సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ హెడ్ డా.వెంకట్‌రెడ్డి, ఫ్యాకల్టీ తిలక్, సునీత పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేస్తున్న డా. శిరీష రెడ్డి

జూబ్లీహిల్స్‌లో బీజేపీ విజయం ఖాయం

- పార్టీ సీనియర్ నాయకురాలు శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డి గెలుపు ఖాయమని పార్టీ సీనియర్ నాయకురాలు శిరీష ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం జూబ్లీహిల్స్‌లో గురుప్రసాద్‌తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మజ్లిస్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్‌ను ఓడించాలని, అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్‌కు వీడ్కోలు పలకాలని శిరీష అన్నారు. 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

రైలు ఢీ.. చికిత్స పొందుతూ మహిళ మృతి



అంబులెన్సులో మహిళకు వైద్యసేవలందిస్తున్న 108 సిబ్బంది

ఫతేనగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతూ కిందపడిన మహిళ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్ జింకలవాడకు చెందిన రేణుక(45) బుధవారం ఉదయం 6 గంటలకు రైలును గమనించకుండా సనత్‌నగర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటింది. రైలు ఆమెను ఢీకొనడంతో ఆమె రెండు కాళ్లు పూర్తిగా విరిగాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. వెంటనే 108 సిబ్బంది నరేశ్, దేవయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెకు ప్రథమ చికిత్స అందించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమె మధ్యాహ్నం మృతి చెందిందని రైల్వే పోలీసులు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న మహిళలు అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న 11 మంది మహిళలను కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఏసీపీ రవికిరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు కూకట్‌పల్లి పోలీసులు నాలుగు టీములుగా ఏర్పడ్డారు. మంగళవారం రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి వరకు కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్, పుల్లారెడ్డి స్వీట్స్ పరిసర ప్రాంతాల్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం వారిని కూకట్‌పల్లి తహసీల్దార్ ముందు హాజరుపర్చి బైండోవర్ చేశారు. అందులో 6 మందిని వారం రోజుల పాటు కంది జైలుకు తరలించారు. సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నెలకు ఒకటి, రెండు సార్లు ఆకస్మిక తనిఖీలు చేసి వారిని అదుపులోకి తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు.

సైబర్ సెక్యూరిటీ స్టూడెంట్స్ క్లబ్ ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న ఇన్ఫోసిస్, జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ స్టూడెంట్ క్లబ్‌ను ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ప్రారంభించారు. సైబర్ భద్రతపై అవగాహన శిబిరాలు, వర్క్‌షాప్‌లు, నిపుణుల ద్వారా చర్చా కార్యక్రమాల నిర్వహణ, విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం, సైబర్ భద్రత గురించి అపోహలను తొలగించడం స్టూడెంట్ క్లబ్ ప్రధాన లక్ష్యాలని సమన్వయకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ సైబర్ భద్రతా విభాగం సీనియర్ ఆర్కిటెక్ట్ మాధవ్ అయ్యర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుప్రీతి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 27, వంకాయ 40, బెండకాయ 45, పచ్చి మిర్చి 28, బజ్జీమిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 55, క్యారెట్ 65, గోబీపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 50, బీట్‌రూట్ 50, క్యాప్సికం 50, ఆలుగడ్డ 28, కీర 20, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అధ్వానంగా నల్లచెరువు పార్కు

కూకట్‌పల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని నల్లచెరువును ఆనుకుని ఉన్న నల్లచెరువు పార్కు అందవిహీనంగా కనిపిస్తుంది. గతంలో ఈ పార్కుకు ప్రత్యేక స్థానం ఉంది. నల్లచెరువును ఆనుకుని ఉండటంతో స్థానికులు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం పార్కులో ఎక్కడ చూసినా విరిగిన బెంచీలు దర్శనమిస్తున్నాయి. వాష్‌రూం పూర్తిగా పాడైపోయింది. జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్కడికి వస్తున్న కూకట్‌పల్లి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి నల్లచెరువు పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల వరకు పరికరాలు బాగానే ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్వహణ లోపం కారణంగా ఓపెన్ జిమ్ పరికరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పలురకాల పరికరాలు ఎక్కడికక్కడే విరిగిపోయాయి. ఈ విషయంపై ఆరు నెలల క్రితమే అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా పార్కులో కనీస వసతులు కల్పించడంతో పాటు పాడైపోయిన జిమ్ సామగ్రికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





నల్లచెరువు పార్కులో ధ్వంసమైన ఓపెన్ జిమ్ పరికరాలు

నిర్వహణ లోపమే కారణం

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో పార్కులు అభివృద్ధి చేశాం. జీహెచ్ఎంసీ అధికారుల నిర్వహణ లోపం కారణంగానే పార్కుల్లో ఉన్న పరికరాలు పూర్తిగా పాడైపోయాయి. అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా జిమ్ పరికరాలకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం.

- జూపల్లి సత్యనారాయణరావు, కూకట్‌పల్లి కార్పొరేటర్

పార్కులో వసతులు కల్పించాలి

కూకట్‌పల్లి నల్లచెరువుకు ఆనుకుని ఉండటం వల్ల ఇక్కడకి వాకింగ్, యోగా కోసం ఎంతో మంది వస్తుంటారు. యువకులు, మహిళలు వ్యాయామం చేస్తుంటారు. అయితే జిమ్ పరికరాలు పాడైపోయి ఏళ్లు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. బయోటాయిలెట్లు నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కులో వసతులు కల్పించాలి.

- నాగరాజు, కూకట్‌పల్లి



మాట్లాడుతున్న రెరా చైర్మన్ డా. సత్యనారాయణ

రెరా నిబంధనలు పాటించాలి

● చైర్మన్ డా. సత్యనారాయణ

హైదర్‌నగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి నిర్మాణదారుడు రెరా నిబంధనలు పాటించాలని సంస్థ చైర్మన్ డా. సత్యనారాయణ సూచించారు. నరేడ్‌కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్‌లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడారు. ప్రతి నిర్మాణదారుడు రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. అందరూ నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో నరేడ్‌కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ ప్రసాద్‌రావు, కూకట్‌పల్లి బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శేషేంద్రశర్మ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆచార్యులు

మహోన్నత వ్యక్తి గుంటూరు శేషేంద్రశర్మ

రాయదుర్గం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆధునిక కవులలో గుంటూరు శేషేంద్రశర్మకు విశిష్ట స్థానముందని సాహిత్య విమర్శకులు లక్ష్మీనరసయ్య అన్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన బుధవారం గుంటూరు శేషేంద్రశర్మ స్మారకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, తెలుగు కవిత్వంలో శేషేంద్రశర్మ అనేక ప్రక్రియల్లో రచనలు చేసినప్పటికి వచన కవిత్వమే ఆయనకు పేరు తెచ్చిందని అన్నారు. శేషేంద్ర అభివ్యక్తిలో వస్తు శిల్పాల్లో నవ్యతను తీసుకువచ్చారని కొనియాడారు. సంస్కృతం, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో విశేషమైన పాండిత్యం ఉన్న శేషేంద్రశర్మ తనదైన ముద్రవేశారన్నారు. కార్యక్రమంలో తెలుగుశాఖ ఆచార్య గోనానాయక్, షమ్మి పవన్‌కుమార్, ఆచార్యులు వారిజారాణి, త్రివేణి, తిరుపతి, భుజంగారెడ్డి, విజయ్‌కుమార్, లత, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న జన్మభూమి కాలనీవాసులు

డివిజన్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీలో బుధవారం కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీరోడ్ల సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ, జన్మభూమి కాలనీలో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించిన పెండింగ్ వర్క్సును త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. కాలనీలో ఇప్పటికే 300మీటర్ల డ్రైనేజీ లైన్ మంజూరయ్యిందని, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని కాలనీవాసులకు కార్పొరేటర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో స్థానికులు శివ, రెహమాన్, నాగరాజు, బాలకృష్ణ, రాము, మహేష్, తిరుపతి, రామకృష్ణ, శివ, ప్రవీణ్, పెద్దరాజు, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీ.. చికిత్స పొందుతూ మహిళ మృతి

ఫతేనగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతూ కిందపడిన మహిళ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్ జింకలవాడకు చెందిన రేణుక(45) బుధవారం ఉదయం 6 గంటలకు రైలును గమనించకుండా సనత్‌నగర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటింది. రైలు ఆమెను ఢీకొనడంతో ఆమె రెండు కాళ్లు పూర్తిగా విరిగాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. వెంటనే 108 సిబ్బంది నరేశ్, దేవయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెకు ప్రథమ చికిత్స అందించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమె మధ్యాహ్నం మృతి చెందిందని రైల్వే పోలీసులు తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఇన్ఫోసిస్, జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

సైబర్ సెక్యూరిటీ స్టూడెంట్స్ క్లబ్ ప్రారంభం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ స్టూడెంట్ క్లబ్‌ను ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ప్రారంభించారు. సైబర్ భద్రతపై అవగాహన శిబిరాలు, వర్క్‌షాప్‌లు, నిపుణుల ద్వారా చర్చా కార్యక్రమాల నిర్వహణ, విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం, సైబర్ భద్రత గురించి అపోహలను తొలగించడం స్టూడెంట్ క్లబ్ ప్రధాన లక్ష్యాలని సమన్వయకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ సైబర్ భద్రతా విభాగం సీనియర్ ఆర్కిటెక్ట్ మాధవ్ అయ్యర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుప్రీతి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల సమీపానికి వెళ్లొద్దు

● వర్షాల నేపథ్యంలో ఏఈ చైతన్యభార్గవ్ సూచన



గాజులరామారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాజులరామారం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ చైతన్య భార్గవ్ ఓ ప్రకటనలో కోరారు. వరద నీరు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు చేరుతుందని, ఎట్టి పరిస్థితిలో ఎవ్వరూ, ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు స్తంభాల సమీపానికి వెళ్లొద్దని, వాటిని పట్టుకోవదని, షాక్‌కు గురయ్యే అవకాశముందన్నారు. అదే విధంగా గాలులు వీస్తున్న సమయంలో ఎక్కడైనా తీగలు వేలాడినా, స్తంభాలు ఒరిగిపోయినా 8712472564 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, తక్షణమే వచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని ఏఈ చైతన్య భార్గవ్ సూచించారు. సూచించారు.



కొత్తగూడలో వర్షంలోనే ప్రయాణిస్తున్న వాహనదారులు



వర్షంతో తంటాలు పడుతున్న వాహనదారులు



గచ్చిబౌలిలో బురదమయంగా మారిన రహదారి



గచ్చిబౌలిలో స్తంభించిన ట్రాఫిక్

దంచి కొట్టిన వాన

● జలమయమైన రహదారులు

● ఐటీ కారిడార్‌లో స్తంభించిన ట్రాఫిక్

● ఇబ్బందులు పడ్డ వాహనదారులు



వర్షంలోనే ఇంటికి వెళ్తున్న విద్యార్థులు, మహిళ



చందానగర్‌లో గుంతలమయంగా మారిన ప్రధాన రహదారి

మియపూర్/ రాయదుర్గం/ చందానగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బుధవారం ఉదయం నుంచి కురిసిన భారీ వర్షానికి రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రోడ్లు కొట్టుకుపోయి అధ్వానంగా మారాయి. మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, ఖానామెట్, కొత్తగూడ, హఫీజ్‌పేట, చందానగర్, లింగంపల్లి, శిల్పారామం, హైటెక్‌సిటీ కమాన్, దుర్గంచెరువు, బయోడైవర్సిటీ సర్కిల్, దాబా సర్కిల్, విస్పర్‌వ్యాలీ, బొల్లారం రోడ్డులో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. అనేక చోట్ల ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. ఐటీ కారిడర్‌లో చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయం కావడం.. వర్షంలో గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవడం పరిపాటిగా మారిందని ఐటీ ఉద్యోగులు, వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు. వర్షపునీరు ఏఏ ప్రాంతాల్లో నిలుస్తుందో, ముంపు ప్రాంతాలను గుర్తించడంలో జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిలువకుండ చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



మాదాపూర్‌లో భారీగా స్తంభించిన ట్రాఫిక్

వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఆరెకపూడి గాంధీ

మియాపూర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో నియోజకర్గంలోని కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జీహెచ్‌ఎంసీ అధికారులు, హైడ్రా సిబ్బంది, మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అదే విధంగా విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, ఇంట్లోని స్విచ్‌బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాదని చెప్పారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

● ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు



కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

రాయదుర్గం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ ఆధ్వర్యంలో సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం రోడ్డు ప్రమాదాలపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడుతూ, మానవ తప్పిదాలతో పాటు వాహనాల కండిషన్ సరిగ్గా లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పర్యావరణ ప్రతికూల పరిస్థితుల్లో కూడా డ్రైవ్ చేయడం, డ్రైవర్లకు రెస్ట్ లేకపోవడం తదితర కారణాలతో రోజుకు 1,317 రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా.. 470 మంది చనిపోతున్నారని తెలిపారు. కాళ్లు, చేతులు విరగడం, అంగ వైకల్యంతో సుమారు 1,242మంది బాధపడుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు రహదారుల నిర్మాణాల్లో లోపాలు కూడా కారణమని తెలిపారు. అనంతరం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ, 2023లో 4,43,000 రోడ్డు ప్రమాదాల్లో 4,61,000 మంది అంగవైకల్యం పొందడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తమిళనాడు రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను అధికారులు పూడ్చకపోవడం కూడా ప్రమాదాలకు కారణమన్నారు. కార్యక్రమంలో సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ హెడ్ డా.వెంకట్‌రెడ్డి, ఫ్యాకల్టీ తిలక్, సునీత తదితరులు పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమలకు అండగా ఉంటా: కృష్ణారావు



మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చిన్న పరిశ్రమలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులకు హామీనిచ్చారు. నవజీవన్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యలయంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి రవి ఎమ్మెల్యేను కలిసి చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రాజు, మున్నా, సత్యం, రఘు తదితరులు పాల్గొన్నారు.

వృత్తిపరమైన జీవితంలో పారదర్శకత అవసరం

● 'టెలీకమ్యూనికేషన్' ప్రిన్సిపల్ కంట్రోలర్ అశోక్ కుమార్



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టెలీకమ్యూనికేషన్స్ విభాగం, జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వృత్తిపరమైన జీవితంలో పారదర్శకత ఎంతో అవసరమని టెలీకమ్యూనికేషన్స్ విభాగం ప్రిన్సిపల్ కంట్రోలర్ అశోక్‌కుమార్ అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో బుధవారం "మన భాగస్వామ్య బాధ్యత" అనే థీమ్‌తో పౌర-కేంద్రీకృత సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ, సామర్థ్యం,పారదర్శకత, సేవా బట్వాడాను మెరుగుపరచడం లక్ష్యంగా టెలికమ్యూనికేషన్స్ విభాగం సంచార్ సాథి ప్లాట్‌ఫామ్ ద్వారా సేవలను అందిస్తోందన్నారు. సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నందున, సైబర్ భద్రత, సైబర్ అవగాహన గురించి తెలుసుకోవడం. వాటిని పరిష్కరించే చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, కమ్యూనికేషన్ విభాగం అకౌంట్స్ కంట్రోలర్ అనిత, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతిమ, హైదరాబాద్ టెలికాం స్పెషల్ డైరెక్టర్ జనరల్ నాగేష్ రావు, ఇండియన్ రేడియో రెగ్యులేటరీ సర్వీస్ డైరెక్టర్ కొండారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల శ్రమను దోచుకునే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

జీడిమెట్ల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు, వలస కార్మికుల శ్రమను దోచుకునే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈ.దేవదానం, జిల్లా కమిటీ సభ్యుడు పసుల అంజయ్య డిమాండ్ చేశారు. ఈనెల 25,26 తేదీల్లో చర్లపల్లి పారిశ్రామికవాడ ప్రాంతంలో జరిగిన సీఐటీయూ జిల్లా మహాసభల్లో జీడిమెట్ల ప్రాంతానికి చెందిన హమాలీ సంఘం నాయకులు దేవదానంను జిల్లా ఉపాధ్యక్షుడిగా, పసుల అంజయ్యను జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో వీరిద్దరిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా పోరాడతామన్నారు. కార్యక్రమంలో కీలుకాని లక్ష్మణ్, కె.శీను, డి.కరుణాకర్, శ్రీశైలం, వీరేష్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఆరు బస్సులపై కేసులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించని ఆరు బస్సులపై మేడ్చల్ ఆర్టీఏ అధికారులు కేసులు నమోదు చేశారు. ఇటీవల కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో మేడ్చల్ జిల్లా రవాణా శాఖ అధికారి రఘునందన్‌గౌడ్ ఆధ్వర్యంలో 44వ నెంబర్ జాతీయ రహదారి కండ్లకోయ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. ప్రధానంగా యూనిఫామ్, ఫైర్ సేఫ్టీ, సరుకులను తీసుకెళ్తున్న వాహనాలపై కేసులు రాసి జరిమానా విధించారు. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లా పరిధిలో 26 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.85 వేలు జరిమానా విధించామని ఎంవీఐలు సాదుల శ్రీనివాస్, త్రివేణి, శిల్ప, కిరణ్‌కుమార్, లావణ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆర్టీఏ నిబంధనల ప్రకారం ప్రైవేట్ బస్సులను నడుపుకోవాలని, డబ్బులకు ఆశపడి ఇబ్బందులు పడొద్దని సూచించారు. ట్రావెల్స్ యజమానులు అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించుకొని ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేలా చూడాలన్నారు.

వైభవంగా లక్ష దీపోత్సవం

చందానగర్, అక్టోబర్ 29 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా చందానగర్ డివిజన్ లక్ష్మీగణపతి ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం వైభవంగా కొనసాగుతోంది. బుధవారం లక్ష్మీగణపతి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రమణామూర్తి, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకుడు మురళీధర్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మిగిలింది నిరాశే

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

రాయదుర్గం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఆశించిన మార్పు రాలేదని, చివరకు నిరాశే మిగిలిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం షేక్‌పేటలో బీజేపీ బూత్ అధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్‌తో కలిసి కిషన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు ఎన్నికలో గెలుపుపై దిశానిర్దేశం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఓటర్లను కలిసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన సూచించారు. దీపక్‌రెడ్డి విజయమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని కిషన్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మించిన భవనం కూల్చివేతకు రంగం సిద్ధం!

● ఎల్ఆర్ఎస్ అనుమతులు రద్దు చేసిన అధికారులు



ప్రభుత్వ భూమిలో నిర్మించిన భవనం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మియపూర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చి వేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. శేరిలింగంపల్లి, అమీన్‌పూర్ సరిహద్దుల్లో పీజేఆర్ రోడ్డు సమీపంలో ఉన్న అమీన్‌పూర్ సర్వే నెంబర్లు 307, 308లో ఉన్న ప్రైవేటు భూమి, మియపూర్ సర్వేనంబర్ 101 భూమిలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణంపై ఆంధ్రజ్యోతి పలుమార్లు ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఆంధ్రజ్యోతి కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఎల్ఆర్ఎస్ నకిలిది అని తేలడంతో అమీన్‌పూర్ మునిసిపాలిటీ కమిషనర్ జ్యోతిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తులపై పలు సెక్షన్‌ల కింద సీఐ నరేష్ కేసులు నమోదు చేశారు. మరోవైపు మున్సిపల్ అధికారులు భూ యజమానులకు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా అనుమతులు ఇచ్చిన అధికారులే విచారణ జరిపి, ఎల్ఆర్ఎస్ పత్రాలు నకిలీవని తేలడంతో బిల్డింగ్ అనుమతులు క్యాన్సిల్ చేశారు. ఈ విషయంపై సీపీఎం మండల కార్యదర్శి శోభన్ స్పందించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నకిలీ ఫోర్జరీ పత్రాలకు అనుమతులిచ్చిన అమీన్‌పూర్ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బిల్డింగ్‌ను స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని ఆయన అన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 27, వంకాయ 40, బెండకాయ 45, పచ్చిమిర్చి 28, బజ్జిమిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 38, దొండకాయ 35, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 50, ఆలుగడ్డ 28, ఉల్లిగడ్డ 24, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఎడతెరిపి లేని వర్షం!

- మొంథా తుపాన్ ప్రభావం
- కుత్బుల్లాపూర్‌లో రోడ్లన్నీ జలమయం
- మ్యాన్‌హోళ్ల నుంచి పొంగి పొర్లిన మురుగు
- రాకపోకలకు జనం అవస్థలు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాన్ ప్రభావంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షంతో అంతర్గత రహదారులన్నీ జలమయం అయ్యాయి. రోడ్డుపై ఎక్కడ గుంతలున్నాయో తెలియక బయటకు వచ్చేందుకు ప్రజలు భయపడ్డారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లతో పాటు కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు పొంగి దుర్వాసన వెదజల్లింది. ఉదయం చిన్నారులను పాఠశాలలకు తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చేసేదేమీలేక గొడుగుల సహాయంతో పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లారు. వర్షం ధాటికి వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లేందుకు.. బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చేందుకు నానా అవస్థలు పడ్డారు. కొందరు గొడుగులు వేసుకొని, మరికొందరు ఆటోల్లో ప్రయాణిస్తూ వర్షంలో అరిగోస పడ్డారు.


వర్షంలో గొడుగేసుకొని వెళ్తున్న యువతి


సైకిల్‌పై స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థి


రహదారిపై పారుతున్న వరద నీరు


షాపూర్‌నగర్ బస్టాప్ వద్ద బస్సుదిగి వర్షంలో తడుచుకుంటూ వెళుతున్న ప్రయాణికులు


షాపూర్‌నగర్‌లో కురుస్తున్న వర్షం


స్కూటీపై గొడుగు పెట్టుకొని ఇలా..


బాపూనగర్‌లో పొంగుతున్న మ్యాన్‌హోల్


ఒక చేతిలో కొడుకు, గొడుగు మరో చేతిలో బ్యాగు పట్టుకుని కుమారుడిని స్కూల్‌కు తీసుకెళ్తున్న తండ్రి


జలమయమైన పద్మానగర్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తా


షాపూర్‌నగర్ ప్రధాన రోడ్డులో పారుతున్న వర్షపు నీరు ఆటోవాలాల ఇబ్బందులు


జిల్లా కమిటీకి ఎన్నికైన వారిని సన్మానిస్తున్న సీఐటీయూ నాయకులు

కార్మికుల శ్రమను దోచుకునే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దేవదానం

జీడిమెట్ల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు, వలస కార్మికుల శ్రమను దోచుకునే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈ.దేవదానం, జిల్లా కమిటీ సభ్యుడు పసుల అంజయ్య డిమాండ్ చేశారు. ఈనెల 25,26 తేదీల్లో చర్లపల్లి పారిశ్రామికవాడ ప్రాంతంలో జరిగిన సీఐటీయూ జిల్లా మహాసభల్లో జీడిమెట్ల ప్రాంతానికి చెందిన హమాలీ సంఘం నాయకులు దేవదానంను జిల్లా ఉపాధ్యక్షుడిగా, పసుల అంజయ్యను జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో వీరిద్దరిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా పోరాడతామన్నారు. కార్యక్రమంలో కీలుకాని లక్ష్మణ్, కె.శీను, డి.కరుణాకర్, శ్రీశైలం, వీరేష్ పాల్గొన్నారు.


బూత్ ఇన్‌చార్జిలకు ఎన్నికల ప్రచారంపై అవగాహన కల్పిస్తున్న మహ్మద్ రఫీ

ఎన్నికల ప్రచారానికి బూత్ ఇన్‌చార్జిల నియామకం

కుత్బుల్లాపూర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చింతల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో 365,366,367,367ఏ బూత్‌లకు ఇన్‌చార్జిలను నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన విధానాన్ని ఆయన ఇన్‌చార్జిలకు వివరించారు. మాగంటి సునీతాగోపీనాథ్ విజయం తథ్యమని ఆయన స్పష్టం చేశారు.


జూబ్లీహిల్స్ నియోజకవర్గం బంజారా నగర్‌లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తదితరులు.
- కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (ఆంధ్రజ్యోతి)

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు

రాయదుర్గం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ ఆధ్వర్యంలో సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం రోడ్డు ప్రమాదాలపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు మాట్లాడుతూ, మానవ తప్పిదాలతో పాటు వాహనాల కండిషన్ సరిగ్గా లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పర్యావరణ ప్రతికూల పరిస్థితుల్లో కూడా డ్రైవ్ చేయడం, డ్రైవర్లకు రెస్ట్ లేకపోవడం తదితర కారణాలతో రోజుకు 1,317 రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా.. 470 మంది చనిపోతున్నారని తెలిపారు. కాళ్లు, చేతులు విరగడం, అంగ వైకల్యంతో సుమారు 1,242మంది బాధపడుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు రహదారుల నిర్మాణాల్లో లోపాలు కూడా కారణమని తెలిపారు. అనంతరం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండీల్య మాట్లాడుతూ, 2023లో 4,43,000 రోడ్డు ప్రమాదాల్లో 4,61,000 మంది అంగవైకల్యం పొందడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తమిళనాడు రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను అధికారులు పూడ్చకపోవడం కూడా ప్రమాదాలకు కారణమన్నారు. కార్యక్రమంలో సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ హెడ్ డా.వెంకట్‌రెడ్డి, ఫ్యాకల్టీ తిలక్, సునీత తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

తాగి డ్రైవింగ్ చేసిన వారికి జైలు, జరిమానా

- లైసెన్స్ లేని వారికి ఒక రోజు సామాజిక సేవ శిక్ష

పేట్ బషీరాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి డ్రైవింగ్ చేసిన నలుగురికి జైలు శిక్ష, జరిమానా, అలాగే, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసిన ముగురికి ఒకరోజు సామాజిక సేవ, జరిమానా విధిస్తూ మేడ్చల్ అత్వెల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అల్వాల్ ట్రాఫిక్ సీఐ శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి డ్రైవింగ్ చూస్తూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ సునీల్‌కుమార్, బాలరాజు, రాంరెడ్డి అనే ముగ్గురికి రెండు రోజులు, అంజాద్‌కు 4 రోజుల జైలు శిక్ష విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నడిపిన వెంకటేష్, ధీరజ్‌విజయ్, రాములులకు ఒక్కరోజు సామాజిక సేవ చేయాలని ఆదేశించారు. వీరందరికీ కలిపి మొత్తం రూ.22,500 ల జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ శంకరయ్య మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి వాహనాలు నడిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమ, నిబంధనల ప్రకారమే వాహనాలను నడపాలని వాహనదారులకు సూచించారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టెలీకమ్యూనికేషన్స్ విభాగం, జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

వృత్తిపరమైన జీవితంలో పారదర్శకత అవసరం

- 'టెలీకమ్యూనికేషన్' ప్రిన్సిపల్ కంట్రోలర్ అశోక్ కుమార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వృత్తిపరమైన జీవితంలో పారదర్శకత ఎంతో అవసరమని టెలీకమ్యూనికేషన్స్ విభాగం ప్రిన్సిపల్ కంట్రోలర్ అశోక్‌కుమార్ అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో బుధవారం "మన భాగస్వామ్య బాధ్యత" అనే థీమ్‌తో పౌర-కేంద్రీకృత సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ, సామర్థ్యం,పారదర్శకత,సేవా బట్వాడాను మెరుగుపరచడం లక్ష్యంగా టెలీకమ్యూనికేషన్స్ విభాగం సంచార్ సాథి ప్లాట్‌ఫామ్ ద్వారా సేవలను అందిస్తోందన్నారు. సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నందున, సైబర్ భద్రత, సైబర్ అవగాహన గురించి తెలుసుకోవడం. వాటిని పరిష్కరించే చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, కమ్యూనికేషన్ విభాగం అకౌంట్స్ కంట్రోలర్ అనిత, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతిమ, హైదరాబాద్ టెలికాం స్పెషల్ డైరెక్టర్ జనరల్ నాగేష్ రావు, ఇండియన్ రేడియో రెగ్యులేటరీ సర్వీస్ డైరెక్టర్ కొండారెడ్డి పాల్గొన్నారు.

రెరా నిబంధనలు పాటించాలి

- చైర్మన్ డా. సత్యనారాయణ

హైదర్‌నగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి నిర్మాణదారుడు రెరా నిబంధనలు పాటించాలని సంస్థ చైర్మన్ డా. సత్యనారాయణ సూచించారు. నరేడ్‌కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్‌లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడారు. ప్రతి నిర్మాణదారుడు రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. అందరూ నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో నరేడ్‌కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ ప్రసాద్‌రావు, కూకట్‌పల్లి బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో తవ్వి వదిలేయడం అధ్వానంగా మారిన రోడ్డు


కుత్బుల్లాపూర్ డివిజన్ బాపూనగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్డు

అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం

- అభివృద్ధి పేరుతో రోడ్లు ధ్వంసం
- తవ్వి వదిలేసిన రహదారులపై రాకపోకలకు జనం అవస్థలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది. కుత్బుల్లాపూర్ డివిజన్ లోని బాపూనగర్ శివాలయం నుంచి పద్మానగర్ వరకు సుమారు రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించి వదిలేశారు. అదే విధంగా చింతల్ డివిజన్‌లోని బొడ్రాయి రోడ్డుకు దాదాపుగా రూ.60 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించారు. ఉన్న రోడ్డును తవ్వించి పనులు పూర్తి చేయకుండా వదిలేయడంతో ప్రజలు రాకపోకలు నానా అవస్థలు పడుతున్నారు. ఎవరైనా పనులు ప్రారంభించి వదిలేయడంపై అధికారులను ప్రశ్నిస్తే 'మేము ఏం చేయాలి. కాంట్రాక్టర్‌కు పలు అప్పగించాం, అత ను ఊరికి వెళ్లాడు' అని చెబుతున్నారని ఆయా కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. పాత రోడ్డు శిథిలమైనా ఏదో ఒకలా రాకపోకలు సాగించే ప్రజ లు ఇరు సర్కిళ్ల ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఛిద్రమైన రోడ్డుపై కనీసం నడిచి వెళ్లేందుకు సైతం ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో తవ్వి వదిలేసిన రోడ్డులో నీరు నిలిచి ప్రయాణించడం కష్టతరంగా మారింది. ఆయా కాలనీల్లో రోడ్డు సదుపాయం లేక తాము అవస్థలు పడుతుంటే సంబంధిత అధికారులు కనీసం తమ కాలనీల వైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శిథిలమైన మ్యాన్‌హోళ్లు..

ఇలా ఉండగా, భగత్‌సింగ్‌నగర్ బొడ్రాయి రోడ్డును అధికారులు తవ్విస్తున్న సమయంలో 200 మీటర్ల దూరమున్న రోడ్డులో ఐదుకు పైగా డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ధ్వంసమయ్యాయి. రాత్రి సమయంలో ధ్వంసమైన మ్యాన్‌హోళ్లలో ఎవరైనా పడిపోతారనే భయంతో స్థానికులు కట్టెలు, రాళ్లను అడ్డుగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న గుంతల్లో విద్యార్థులు పడిపోయే అవకాశముంది. ముందుగా డ్రైనేజీ లైన్‌కు మరమ్మతులు చేసిన తర్వాత సీసీ రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.


భగత్‌సింగ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ధ్వంసమైన మ్యాన్‌హోల్


మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

చిన్న పరిశ్రమలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చిన్న పరిశ్రమలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులకు హామీనిచ్చారు. నవజీవన్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యలయంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి రవి ఎమ్మెల్యేను కలిసి చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాజు, మున్నా, సత్యం, రఘు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల సమీపానికి వెళ్లొద్దు

- వర్షాల నేపథ్యంలో ఏఈ చైతన్యభార్గవ్ సూచన



గాజులరామారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాజులరామారం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ చైతన్య భార్గవ్ ఓ ప్రకటనలో కోరారు. వరద నీరు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు చేరుతుందని, ఎట్టి పరిస్థితిలో ఎవ్వరూ, ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు స్తంభాల సమీపానికి వెళ్లొద్దని, వాటిని పట్టుకోవదని, షాక్‌కు గురయ్యే అవకాశముందన్నారు. అదే విధంగా గాలులు వీస్తున్న సమయంలో ఎక్కడైనా తీగలు వేలాడినా, స్తంభాలు ఒరిగిపోయినా 8712472564 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, తక్షణమే వచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని ఏఈ చైతన్య భార్గవ్ సూచించారు. సూచించారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఇన్ఫోసిస్, జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు

సైబర్ సెక్యూరిటీ స్టూడెంట్స్ క్లబ్ ప్రారంభం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ స్టూడెంట్ క్లబ్‌ను ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ప్రారంభించారు. సైబర్ భద్రతపై అవగాహన శిబిరాలు, వర్క్‌షాప్‌లు, నిపుణుల ద్వారా చర్చా కార్యక్రమాల నిర్వహణ, విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం, సైబర్ భద్రత గురించి అపోహలను తొలగించడం స్టూడెంట్ క్లబ్ ప్రధాన లక్ష్యాలని సమన్వయకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ సైబర్ భద్రతా విభాగం సీనియర్ ఆర్కిటెక్ట్ మాధవ్ అయ్యర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుప్రీతి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


కార్యాలయం ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి , సాయికుమార్ తదితరులు

వైభవంగా ఆగం పాండు కార్యాలయ ప్రారంభోత్సవం

నిజాంపేట , అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లిలో మాజీ సర్పంచ్, 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ నూతనం ఏర్పాటు చేసిన కార్యాలయ ప్రారంభోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలంగౌడ్‌లు అరుణ్‌గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్య దర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆగం పాండు ప్రారంభించిన ఈ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు చేరువయ్యేలా ఆగం పాండు కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, మహిళా కార్యకర్తలు, ఆగం పాండు సన్నిహితులు, బాచుపల్లి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కేసులు రాస్తున్న రవాణా శాఖాధికారులు

నిబంధనలు పాటించని ఆరు బస్సులపై కేసులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించని ఆరు బస్సులపై మేడ్చల్ ఆర్టీఏ అధికారులు కేసులు నమోదు చేశారు. ఇటీవల కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో మేడ్చల్ జిల్లా రవాణా శాఖ అధికారి రఘునందన్‌గౌడ్ ఆధ్వర్యంలో 44వ నెంబర్ జాతీయ రహదారి కండ్లకోయ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. ప్రధానంగా యూనిఫామ్, ఫైర్ సేఫ్టీ, సరుకులను తీసుకెళ్తున్న వాహనాలపై కేసులు రాసి జరిమానా విధించారు. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లా పరిధిలో 26 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.85 వేలు జరిమానా విధించామని ఎంవీఐలు సాదుల శ్రీనివాస్, త్రివేణి, శిల్ప, కిరణ్‌కుమార్, లావణ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆర్టీఏ నిబంధనల ప్రకారం ప్రైవేట్ బస్సులను నడుపుకోవాలని, డబ్బులకు ఆశపడి ఇబ్బందులు పడొద్దని సూచించారు. ట్రావెల్స్ యజమానులు అనుభవజ్ఞులైన డ్రైవర్లను నియమించుకొని ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేలా చూడాలన్నారు.